పెండింగ్ పనులను పూర్తి చేయండి..

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాషకు మొక్క అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 17: ఎన్నికల కారణంగా పెండింగ్‌లోఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి జోనల్ కమిషనర్‌ను కోరారు. బుధవారం నూతనంగా వచ్చిన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాషఅభినవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి పెండింగ్ పనుల పూర్తి చేయాలని కోరారు. సెయింట్ జేవియర్ స్కూల్ వద్ద బాక్స్ డ్రైన్ పనులు చేపట్టాలని, పార్కు భూములు కబ్జా కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. కొత్త చెరువు, చిన్న రాయుడు చెరువులో పెరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించడంతో పాటు దోమల నిర్మూలకు డ్రోన్‌లతో రసాయనాలను చల్లించాలని కోరారు. కార్యక్రమంలో మల్లేశ్‌గౌడ్, రాజు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అక్షింతలు

బాలానగర్,జనవరి 17: అయోధ్య నుంచి నగరానికి వచ్చిన అక్షింతలను ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ అంజయ్యనగర్‌లో బుధవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుజాత, ఈశ్వరి, శ్రీకన్య పాల్గొన్నారు.

ఉర్సును ఘనంగా నిర్వహిస్తాం..

• మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మౌలాలి గుట్టపై ఉర్సు ఏర్పాట్లను అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 17: మౌలాలి ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి గుట్టతో పాటు బస్తీల్లో ఆయన అధికారులతో కలసి పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 24 నుంచి 31వరకు జరిగే మౌలాలి ఉర్సులో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పారిశుధ్య నిర్వాహణ, తాగునీటి సౌకర్యంతోపాటు టాయిలెట్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ అధికారులు లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారని, పోలీస్ సిబ్బంది పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్పొరేటర్ సునీత, డీసీ రాజు, ఈఈ లక్ష్మణ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ తుల్జాసింగ్, ఏఈ మధురిమ, ఎలక్ట్రికల్ ఆఫీసర్ వెంకటేశ్, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నాయకులు బద్దం పరశురాంరెడ్డి,అమినుద్దీన్,నవాబ్, ఇబ్రహీం, సత్తయ్య, భాగ్యనందరావు, గణేశ్, మహేశ్, సందీప్, నర్సింగ్‌రావు, ఆది, బాల కృష్ణ, షరీఫ్, పేపర్ శ్రీను పాల్గొన్నారు.

నేరాల అదుపునకు కృషి చేస్తున్నాం..

• పీస్ కమిటీ సమావేశంలో మల్కాజిగిరి జోన్ డీసీపీ, ఐపీఎస్ పీవీ పద్మజ

పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి జోన్ డీసీపీ, ఐపీఎస్ పీవీ పద్మజ

చర్లపల్లి, జనవరి 17 : మల్కాజిగిరి జోన్ పరిధిలో నేరాలు అదుపునకు కృషి చేస్తున్నామని జోన్ డీసీపీ, ఐపీఎస్ పీవీ పద్మజ పేర్కొన్నారు. ఏఎస్ రావునగర్ డివిజన్ అణుపురం కమ్యూనిటీ హాల్‌లో మల్కాజిగిరి జోన్, కుషాయిగూడ డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీ సంక్షేమ సంఘాల భాగస్వామ్యంతో నేరాలు అదుపు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాలనీల్లో అనుమానిత వ్యక్తులు, వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రార్థన మందిరాలు, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. డ్రగ్స్, గంజాయికి యువత బానిస కాకుండా చూడాలన్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానితులను విచారించాలన్నారు. పోలీస్ సిబ్బంది సూచనలకనుగుణంగా పనిచేయాలని పేర్కొన్నారు.

అనంతరం ఎస్ఓటీ డీసీపీ గిరిధర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ డివిజన్ ఏసీపీ రవీందర్, ఎస్ఓటీ ఏసీపీ వాసు ప్రసగించి పీస్ కమిటీ సభ్యుల సూచనలను తెలుసుకున్నారు. సమావేశంలో కుషాయిగూడ, చర్లపల్లి, జవహర్‌నగర్, నేరేడ్‌మెట్, కీసర పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు సాయి ప్రకాశ్, మల్లికార్జున్‌రెడ్డి, సీతారాం, శ్రీనివాస్, ఎస్ఓటీ సీఐ రాములు, ఎస్సైలు,పీస్ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చిలుకానగర్‌లో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు

• ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

రామంతాపూర్, జనవరి 17 : చిలుకానగర్ బ్యాంక్‌కాలనీలోని దర్గా వద్ద మహమ్మద్ షర్ఫుద్దీన్ గౌస్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా గ్యార్వీ ఉత్సవాలను ఘనంగా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు బద్రోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, సంయోద్దీన్, తయాబ్, కొండల్‌రెడ్డి, జగన్, శ్రీనివాస్, బాలు, రామానుజం, రమేశ్‌గౌడ్, మాస శేఖర్, ఆజాద్, మాకడూమ్, బాబా, జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

కాషాయ ధ్వజాల పంపిణీ

శామీర్‌పేట, జనవరి 17 : అయోధ్య రామ మందిరంలో ఈ నెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని బుధవారం మండలంలోని ఆలియాబాద్ హనుమాన్ ఆలయంలో పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కాషాయ ధ్వజాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ హృదయ్‌కుమార్, సత్యనారాయణ, హరిశంకర్, ఉదయశంకర్, గోపాల్, భిక్షపతి, బాలకృష్ణ, మహేశ్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎదులాబాద్ రంగనాయకస్వామి ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న పూజారులు

ముగిసిన ధనుర్మాస పూజలు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 17 : స్వయంభువుగా వెలసి భక్తుల ఇలవేల్పుగా ప్రసిద్ధిగాంచిన ఎదులాబాద్ గోదా సమేత శ్రీమన్నారు రంగనాయకస్వామి ధనుర్మాస వ్రత పూజలు బుధవారం ముగిశాయి. మండలంలో ఎదులాబాద్‌లోని గోదాసమేత శ్రీమన్నారు రంగనాయకస్వామి ఆలయంలో ధనుర్మాస వ్రత పూజలను భక్తులు వైభవంగా నిర్వహించారు. ముగింపు సందర్భంగా మంగళవారం రాత్రి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పల్లకిలో ఊరేగించారు. కల్యాణ మండపంలో అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల జై శ్రీమన్నారాయణ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు టీపీ లక్ష్మణాచార్యులు, గోవిందాచార్యులు, శేషాచార్యులు, రాజగోపాలచార్యులు, సేనామాచార్యులు, ఆదిత్యాచార్యులు, శ్రీవాస్తవాచార్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

జోనల్ కమిషనర్ పంకజకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ గీతాప్రవీణ్

రామంతాపూర్, జనవరి 17 : చిలుకానగర్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బుధవారం జోనల్ కమిషనర్ పంకజకు వినతిపత్రం అందజేశారు. ఇంద్రానగర్, చిలుకానగర్ మసీదు వద్ద కుమారికుంట, న్యూ రామ్‌నగర్‌లో సీసీ రోడ్లకు, బీరప్పగడ్డ వద్ద లైబ్రరీ వెనుకాల కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఏదుల కొండల్‌రెడ్డి,కే. జగన్, ఎస్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఉంటాం..

కీసర, జనవరి 17: నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ నేతలు నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, బెలిదే రమేశ్‌గుప్తా అన్నారు. కీసరలో దాసరి మహేశ్ యాదవ్ ఆనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించిన వెంకటేశ్ ముదిరాజ్ రూ.10 వేలు, బెలిదే రమేశ్‌గుప్తా రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీసరలో ఎవరు మృతి చెందినా వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. స్థానిక నేతలు పాల్గొన్నారు.

ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడిగా విద్యా వెంకట్

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 17 : ప్రజా ఆలోచనా అధ్యక్షుడిగా విద్యా వెంకట్ నియమితులయ్యాడు. బుధవారం ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఒక ప్రకటనను విడుదల చేశాడు. 1976లో ఏర్పాటు చేసిన ప్రజా ఆలోచన వేదిక నాటినుంచి నేటివరకు అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

ప్రజా సమస్యలపై సీపీఐ పోరాటం

సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్

జవహర్‌నగర్, జనవరి 17: ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిందని, పథకాలు అమలు చేయకుంటే ప్రజల పక్షానా నిలదీస్తామన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని దళితభవన్‌లో బుధవారం సీపీఐ కాప్రా కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తెలంగాణలోని పట్టణ ప్రాంతాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలుపరిచి కూలీలకు రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు మంజూరు చేయాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో దశరథ్, కృష్ణమూర్తి, లక్ష్మి,నారాయణ, రాజేశ్వరి, శ్యామల లత, స్వరూప, నర్సింహ, ఎల్లయ్య, మహేశ్, మాధవి, అశోక్‌చారి పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

మేడ్చల్, జనవరి 17 : జిల్లా పరిధిలోని ఎనిమిది మైనార్టీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరంలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహ్మద్ ఖాసిం బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని మేడ్చల్ బాలురు, బాలికలు, కుత్బుల్లాపూర్ బాలురు, బాలికలు, బాలానగర్ బాలుర, బాలికలు, మల్కాజిగిరి బాలికలు, ఉప్పల్ బాలికల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ కోర్సుల్లో ప్రవేశానికి, పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 6,7,8 తరగతుల్లో బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు వచ్చే నెల 6లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి మైనార్టీలు(ముస్లింలు, క్రైస్తవులు, పార్సీలు, సిఖ్, జైన్, బుద్ధిస్ట్)లకు 75 శాతం సీట్లు, నాన్ మైనార్టీ(ఎస్సీ, ఎస్టీ, బీసీ)లకు 25 శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

బోడుప్పల్ : బోడుప్పల్ మైనారిటీ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అరుంధతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

'ప్లాట్ల కబ్జాపై విచారణ జరిపించండి'

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 17 : కొందరు తమ ప్లాట్లను కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని బాధితులు ప్రతాపసింగారం పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. మండలంలోని ప్రతాపసింగారం గ్రామంలో 315, 316, 317 సర్వే నంబర్ల భూమిలో 1988లో తాము ప్లాట్లు కొని రిజిష్టర్ చేయించుకున్నట్లు పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 6.14 ఎకరాల భూమిని కబ్జా చేసి 90 ప్లాట్లను మరలా విక్రయించినట్లు పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి అతడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో సుధాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, నర్సింగ్‌రావు, మహేశ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, సుదర్శన్ రావు, శ్రీధర్, సుజాత ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

గిర్మాపూర్‌లో రోగులకు మందులను పంపిణీ చేస్తున్న వైద్యులు

మేడ్చల్, జనవరి 17 : మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్‌లో మెడిసిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కౌన్సిలర్ వంగేటి లావణ్యహన్మంత్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య నిపుణులు ప్రజలకు బీపీ, షుగర్‌తో పాటు చెవి, ముక్కు, గొంతు, కణితులు, థైరాయిడ్, కాళ్లు, కీళ్ల నొప్పులు, చర్మ సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మొత్తం 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 35 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రణవ్, మృణాళిని, అవంతిక, విజ్ఞానసిరెడ్డి, మార్కెట్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, శ్రీకాంత్, లక్ష్మీకళ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వన్‌టైమ్ చాన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 17 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ ఇంజినీరింగ్ విద్యార్థులు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) వన్‌టైమ్ చాన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని వర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ కె.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈనెల 18 నుంచి 27 వరకు కంప్యూటర్ బేస్డ్ పరీక్ష, బీవీఆర్ఐటీ ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల, ఎంజీఐటీ ఇంజినీరింగ్ కళాశాల, మహావీర ఇంజినీరింగ్ కళాశాల, కేశవ మెమోరియల్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ పరిధిలోని బీటెక్, ఎంటెక్, బీఫార్మసీ, ఎంఫార్మసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మేడ్చల్ కలెక్టరేట్/ఉప్పల్/కాప్రా/నేరేడ్‌మెట్/ మల్కాజిగిరి/ రామంతాపూర్/ ఘట్‌కేసర్/చర్లపల్లి, జనవరి 17: 11కేవీ విజయపురి కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ కామేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగారంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, శిల్పనగర్, మోదీ అపార్ట్‌మెంట్, లావణ్య ఎన్‌క్లేవ్, ప్రగతి ఎన్‌క్లేవ్, చక్రధారి ఎన్‌క్లేవ్, బాబురెడ్డి కాలనీ, లోటస్ కాలనీ,లక్ష్మీనగర్, వికాస్‌నగర్, సాయి శివనగర్, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, సాయివెంకటాద్రి, ఎస్సీకాలనీ, బీబీసీ కాలనీ, సాయిసంజీవనగర్, శ్రీనివాస్‌నగర్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, ప్రభాకర్ ఎన్‌క్లేవ్, ఓంసాయినగర్, మల్లికార్జుననగర్, అన్నమయ్య కాలనీ, బాలరాజ్‌రెడ్డినగర్, సిరిపురం కాలనీ, తిరుమల రాఘవేంద్రనగర్, కేబుల్ కాలనీ, శివసాయి ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఉప్పల్ పరిధిలో...

మరమ్మతుల కారణంగా ఉప్పల్ యూనిట్‌లోని పలు ఫీడర్ల పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ఏఈ ఎం. నిఖిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీడీఎఫ్‌డీ ఫీడర్, చిలుకానగర్, ఘట్కేసర్, బొడుప్పల్, బ్యాంక్‌కాలనీ, ఆదర్శనగర్ ఫీడర్ల ప్రాంతాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11 కేవీ రాఘవేంద్రకాలనీ ఫీడర్ పరిధిలోని పోలీస్‌క్వార్టర్స్, జీహెచ్ఎంసీ లేన్, గణేశ్‌నగర్, సెవెన్‌హిల్స్, సాయిరాంనగర్, శ్రీనివాసాహైట్స్, అపూర్వ హైట్స్, ఓల్డ్‌భరత్‌నగర్, న్యూభరత్‌నగర్, కావేరినగర్, ధర్మపురికాలనీ, కుర్మబస్తీ, ప్రశాంతినగర్, బ్యాంక్‌కాలనీ, ఆదర్శనగర్, వెంకటేశ్వరనగర్, ఆనంద్‌నగర్, బీరప్పగడ్డ, అన్నపూర్ణ కాలనీ, రాఘవేంద్రకాలనీ,ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

కాప్రా పరిధిలో...

మౌలాలి సబ్‌స్టేషన్ 11 కేవీ కృష్ణానగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హెచ్‌బీకాలనీ పరిధి కృష్ణానగర్ కాలనీ, మంగాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు.

నేరేడ్‌మెట్, మల్కాజిగిరి పరిధిలో...

వినాయకనగర్ డివిజన్ సంతోషిమానగర్‌లోని 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కార ణంగా గురువారం చంద్రగిరి కాలనీ, సంతోషిమానగర్ కాలనీ, వినాయకనగర్ బ్లాక్ 3, డిమార్ట్ బ్యాక్‌సైడ్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మల్కాజిగిరి ఏఈ శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అదేవిధంగా వాయుపురి 11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ ఫీడర్ మరమ్మతులు కారణంగా మధ్యాహ్నం 2.30నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జేకే కాలనీ, కాకతీయనగర్, అంబేద్కర్ నగర్, వినోభానగర్, రోహిణికాలనీ, శివానగర్, ఆర్‌కేహెచ్ఎస్ కాలనీ, సాయినగర్, జీకే నగర్, ఆఫీర్స్ కాలనీ, గోకుల్‌నగర్, పార్వతీనగర్, ఏఎస్ రావు నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

రామంతాపూర్ పరిధిలో...

విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉప్పల్ హబ్సిగూడ సెక్షన్‌లోని 11 కేవీ రవీంద్రనగర్ ఫీడర్ పరిధిలోని రవీంద్రనగర్, జేఎస్ఎన్ కాలనీ, సత్యనారాయణస్వామినగర్, మహేశ్వరీనగర్ ప్రాంతాల్లో గురువారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎన్. రాంరెడ్డి తెలిపారు.

ఎన్‌టీపీసీ,పటేల్‌నగర్‌లో..

ఘట్‌కేసర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పటేల్ నగర్, ఎన్‌టీపీసీ ప్రాంతాల్లో గురువారం విదుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సతీశ్‌కుమార్ విలేకరులకు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

చర్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో..

చర్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈలు రవీందర్, పృథ్వీరాజు తెలిపారు. 11కేవీ అంబేద్కర్‌నగర్ ఫీడర్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, లక్ష్మీనగర్, డీసీనగర్, చర్చికాలనీ, విద్యమారుతినగర్, అంబేద్కర్ కాలనీ, నేతాజీనగర్, చిన్నచర్లపల్లి, వీఆర్ కాలనీ, గాంధీనగర్, సీల్వర్ ఓక్ కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ సాయినగర్ ఫీడర్ పరిధిలోని రెడ్డికాలనీ, సుభాష్‌నగర్, కృష్ణారెడ్డి కాలనీ, సాయినగర్, నాగార్జుననగర్ రోడ్ నంబర్లు 2,3,4,5,6, చక్రీపురం, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

సైకిల్‌పై అయోధ్యకు బయల్దేరిన భక్తులు

అల్లాపూర్, జనవరి 17: ఈనెల 22న అయోధ్యలో జరిగే శ్రీరామ మందిర ప్రారంభోత్సవానికి అల్లాపూర్ డివిజన్ కబీర్‌నగర్‌కు చెందిన సాయి యాదవ్ ఆధ్వర్యంలో పలువురు సైకిల్‌పై బయల్దేరి వెళ్లారు. కార్యక్రమంలో గురుస్వామి పవన్, అభినాయక్, తిరుమలేశ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Smt. Kaveti Anusha W/o. Marram Naresh, aged about 30 years, Occ: Software Employee, R/o. H.No. 6-6/1, Maisammaguda, Gundlapochampalli, Ranga Reddy District is the absolute owner and possessor of plot No.85, admeasuring 200 Sq. Yards, in Sy. No. 679p/part, and 680/part, situated at **JB's SERENE CITY,** (PHASE IV EXTENTION) (HMDA) Videpermit no. 000261/LO/Pig/HMDA/2019 dt: 28 August, 2019 isutasted at KHALSA IBARAHIMPATNAM, Village& Mandal, under cherla patelguda, Ibrahimpatnam grampanchayat, Ranga Reddy District, having purchased the same through a registered Sale Deed bearing document No. 4936/2020 dated: 5/03/2020 from its original owner. My client she was lost original Sale Deed bearing document No. 4936/2020 dated: 5/03/2020 while she was travelling vanasthalipuram to Nacharam on RTC bus on 10/10/2023 the said document was lost.

My client put all efforts in search and trase out the missing documents of the plot but all her efforts are in vain. So, if any person or persons found the said documents may be pleased to handover to my client or to me, to the under singed within 7 days and such persons who got the said documents will be given adequate Compensation.

Hyderabad.
Dated: 18-01-2024

Sd/- R.RAJENDER, Advocate
(ENO:T/S 1258/2003 Flat No. G2, HAPPY HOMES APARTMENT, 20-84, KODANDARAMNAGAR, Saroornagar, R.R. District.
Cell No. 9849351084

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI AT MEDCHAL.
O.S. No. 01 OF 2024

Between:
1. Pappu Pavitra @ Boppudi Pavitra
2. Boppudi Naga Sanvi,
3. Boppudi Naga Nisanth, Plaintiffs 2 and 3 are being minors Rep. by their natural guardian & Mother Pappu Pavithra @ Boppudi Pavithra,
4. Boppudi Santha,

...PLAINTIFFS

AND
1. The Tahsildar, Bachupally Mandal,
2. To the all Concerned.

...DEFENDANTS

SUMMON

Please take the Notice that, the above named Plaintiffs have filed a suit for Declaration to Declare the Plaintiffs as Class I (First Class) Legal Heirs of Deceased Boppudi Naga Arun Kumar against the Defendants at above mentioned Court.

The Hon'ble Principal Senior Civil Judge, at Medchal has ordered summon to you i.e., the Defendant No.2 To the All Concerned through publication of summon in a Telugu Daily Newspaper and the Suit/Case is posted on 01-02-2024 for your Appearance before the Hon'ble Court at 10-30 AM, either in person or through an Advocate if you have any objections, failing which the Hon'ble Court will hear and decide the case on merits in your absence.

//By order of the Court//

Sd/- **P.V.S.K. CHAKRAVARTHY, VENKATA KUMAR REDDY MM, JWALA PRASAD,** Advocates
28, Aakruthi Enclave, MRO Office Lane, KPHB Colony, Hyderabad-72.
Ph:9059649139